సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

- ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి
- కడవకొల్లులో గడప గడపకు మన ప్రభుత్వం

ఉయ్యూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. మండలంలోని కడవకొల్లు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించిన ఎమ్మెల్యే పార్థసారథికి స్థానికులు డ్రెయినేజీ సమస్యను విన్నవించారు. స్థానిక సమస్యలపై ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే పార్థసారథి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. సర్పంచ్ మంగినేని సుధారాణి, ఎంపీపీ చీలి కల్పన, పీఏసీఎస్ చైర్మన్ జొన్నలగడ్డ నరేష్, నాయకులు పేటేటి రాజబాబు, ఎర్రపోతు



బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

అంకవరప్రసాద్, జిత్తుక ఆనంద్‌బాబు ఎంపీడీఓ విమాదేవి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు పనిచేయండి

సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా నిలవాలని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఉయ్యూరు పట్టణ, సచివాలయాల కన్వీనర్లు,వలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, కొండలరావు, దాసే రవి, ఎంపీపీ చీలి కల్పన, జెడ్పీటీసీ బాకీ బాబు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో శుక్రవారం రాత్రి గుమ్మడి జైరాజ్ కళాపీఠం ఆధ్వర్యంలో పలువురు కళాకారులను ఘనంగా సన్మానించారు.దివంగత గుమ్మడి జైరాజ్ 14వ స్మారక జాతీయ రంగస్థల పురస్కార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రంగస్థల పురస్కార గ్రహీత కందుల గున్నేశ్వరరావు గుప్తా, ఇతర కళాకారులను ఎమ్మెల్యే పార్థసారథి సన్మానించారు. వైఎస్సార్‌సీపీ తూర్పు కన్వీనర్ దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, ఫాదర్ మొవ్వా ప్రసాద్, బిషప్ ఎంజెఎస్‌టీ రాజు, జైరాజ్ కళాపీఠం కన్వీనర్ గుమ్మడి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు కృషి

ఉయ్యూరు: సురక్షిత తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని) అన్నారు. స్థానిక కౌన్సిల్ హాలులో మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాగునీరు, పారిశుద్ధ్యం, అభివృద్ధికి సంబంధించిన అంశాలను సభ్యులు ఆమోదించారు. కమిషనర్ వెంకటేశ్వరరావు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. వైస్ చైర్మన్లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసాబేగం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి ఉత్సవాలకు రూ.1.70 లక్షల విరాళం

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలకు దాతలు సాయం అందించారు. సంక్రాంతి అన్న సంతర్పణకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత పరిమి నరేంద్ర బాబు రూ.1.70 లక్షల విరాళాన్ని చెక్ రూపంలో శనివారం ఆలయ చైర్మన్ బోయిన భాను ప్రదీప్, కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరిలకు అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్వరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహించే సంక్రాంతి ఉత్సవాలకు డీపీఎస్ పాఠశాల యాజమాన్యం విరాళం అందజేస్తోందన్నారు.

బ్యాంకు తరలించొద్దంటూ నిరసన

ఉయ్యూరు: మండలంలోని పెద ఓగిరాల గ్రామంలో యూనియన్ బ్యాంకు బ్రాంచి తరలించొద్దంటూ గ్రామస్తులు శనివారం నిరసన చేశారు. సర్పంచ్ త్రిపురం లక్ష్మి, ఎంపీటీసీ గుంటక నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.













సమన్వయంతో పనిచేయండి



సచివాలయ కన్వీనర్లను పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే వంశీమోహన్

గన్నవరం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫథకాలను అందజేసేందుకు గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక ఏబీ కన్వెన్షన్ హాలులో శనివారం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఎస్‌బీఎస్ఎన్.రాజు పర్యవేక్షణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు సమర్ధవంతమైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకుగాను వలంటీర్లకు మద్దతుగా సచివాలయానికి ముగ్గురు చొప్పున కన్వీనర్లను సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నియమించారని తెలిపారు. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని సూచించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాత్రం కులం, మతం చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఎస్‌బీఎస్ఎన్.రాజు మాట్లాడుతూ.. సంక్షేమ ఫలాలను అర్హులకు చేరవేయడంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల పాత్ర ప్రశంసనీయమన్నారు. సచివాలయ కన్వీనర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, ఎంపీపీలు అనగాని రవి, చెన్ను ప్రసన్నకుమారి, యర్రగొర్ల నగేష్, వీ.సరోజిని, జెడ్పీటీసీలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, కాకర్ల మూడి సువర్ణరాజు, కొమరవల్లి గంగాభవాని, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట వెంకయ్య, యార్కరెడ్డి నాగిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ.గౌసాని, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్మా కోట్లు, మండల అధ్యక్షులు పడమట సురేష్, వింత శంకర్‌రెడ్డి, అవిర్నేని శేషగిరిరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ప్రసాదంపాడులో బ్యాంకు : ఎంపీ బాలశౌరి

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో పంజాబ్ నేషనల్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభించనున్నట్లు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి కార్యాలయం శనివారం ప్రకటనలో తెలిపింది. ఈ గ్రామంలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించాల్సిందిగా గతంలో ఎంపీ బాలశౌరి పంజాబ్ నేషనల్ బ్యాంకు మెనేజింగ్ డైరెక్టర్ అతుల్‌కుమార్ గోయల్‌ను కోరుతూ లేక రాశారు. దీనికి స్పందించిన మెనేజింగ్ డైరెక్టర్ ప్రసాదంపాడులో రిజర్వు బ్యాంకు నిభంధనల ప్రకారం నూతన శాఖ ప్రారంభించేందుకు అనుమతులు మంజూరు చేసినట్లు లేఖ ద్వారా తెలియజేశారు. పీఎన్‌బీ వారికి ఎంపీ కృతజ్ఞతలు తెలియజేశారు.

పాలసేకరణ ధర పెంపుపై హర్షం

హనుమాన్‌జంక్షన్ రూరల్: పాడిరైతులకు కృష్ణామిల్క్ యూనియన్ నూతన సంవత్సర కానుకగా పాలసేకరణ ధర లీటరుకు రూ.5 చొప్పున పెంచటంపై పలువురు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పలువురు పాల సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల నుంచి 11 శాతం వెన్న కలిగిన గేదె పాలు లీటరుకు సేకరణ ధర రూ.85.80 ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనికితోడు పాడిరైతులకు బోనస్ రూ.12.87తో కలిపి లీటరకు పాలకు రూ.98.67 రేటు లభిస్తుందన్నారు. పాడిరైతులకు అత్యధిక పాల సేకరణ ధరను అందిస్తున్న కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. పాల సొసైటీ అధ్యక్షులు లింగం శ్రీధర్, యజ్ఞవరపు అప్పారావు, వీరం రాంబాబు, కోడె విజయబాబు, ఎనికేపల్లి వెంకటనారాయణ, వాసన వెంకట నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

గన్నవరం: అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు పదవీ విరమణ చేసినప్పటికీ వారి సేవలు చిరకాలం గుర్తిండిపోతాయని ఎంపీపీ అనగాని రవి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గృహ నిర్మాణ శాఖ డీఈఈ కడియాల సూర్యప్రకాష్‌రావు పదవీ విరమణ చేశారు. ఆయన్ను ఎంపీపీ, ఆ శాఖ ఉద్యోగులు ఘనంగా సత్కారించారు. గృహ నిర్మాణ శాఖ గుడివాడ ఈఈ రామోజీనాయక్, విశ్రాంత పీడీ శరత్‌బాబు, విశ్రాంత ఈఈ శేఖర్‌రావు, ఏఈ సాయి, ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ప్రసాద్, ఐసీడీఎస్ సీడీపీవో వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శన

గన్నవరం: మండలంలోని కేసరపల్లి శివారులోని వీకేఆర్ కళాశాలలో శనివారం విద్యార్థుల సృజనాత్మక కళా ప్రదర్శన నిర్వహించారు. తొలుత ఈ ప్రదర్శనను ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ పి.రవికుమార్ ప్రారంభించారు. పనికిరాని వస్తువులతో విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలను పరిశీలించిన ఆయన అభినందనలు తెలిపారు. రవికుమార్, ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడారు. డిగ్రీ విద్యార్థి రఘు తీర్చిదిద్దిన కళాశాల వ్యవస్థాపకులైన వేములపల్లి కోదండ రామయ్య చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధ్యాపకులు తేజోకుమారి, జనని, జ్యోతి, నాగరాణి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

8న పూర్వ విద్యార్థుల సమావేశం

ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీఎల్.ప్రసాద్, ఎస్‌బీఎం.మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

పింఛన్ సొమ్ము రూ.4.99 కోట్లు విడుదల

పెనమలూరు: పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం సొమ్ము విడుదల చేసిందని ఎంపీడీఓ సునితాశర్మ శనివారం తెలిపారు. మండలం, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 17,934 మంది పింఛన్ లబ్దిదారులు ఉన్నారన్నారు. వారికి ప్రభుత్వం రూ. 4,99,35,000 కోట్ల సొమ్ము విడుదల చేసిందన్నారు. ఆదివారం ఉదయం నుంచి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. పింఛన్లపై సమస్యలు ఉంటే వెంటనే తనను సంప్రదించాలని ఎంపీడీఓ సునితాశర్మ సూచించారు. కొత్తగా 528 మందికి పింఛన్‌లు మంజూరయ్యాయన్నారు. పెనమలూరు మండలంలో 162 మందికి, తాడిగడప మున్సిపాలిటీలో 366 మందికి పింఛన్ మంజూరు చేసిందన్నారు.

నేటి నుంచి పెంచిన పెన్షన్ల పంపిణీ

విజయవాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.250 కలిపి రూ.2,750 చొప్పున లబ్దిదారులకు 1వ తేదీ నుంచి పంపిణీ చేస్తారని ఎంపీడీఓ బి.భార్గవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 507 మంది పెన్షన్ దార్లకు 3వ తేదీ నుంచి ఇస్తారని తెలియజేశారు.

ఉత్సాహంగా ఫెట్ వేడుకలు

కంకిపాడు: ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్‌లో ఫెట్‌వేడుకలు శనివారం ఉత్సాహంగా సాగాయి. విద్యార్థుల్లో చదువుతో పాటు వ్యాపార ధృక్పధాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫెట్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ జె.పద్మావతి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వ్యాపారంలో లాభనష్టాలు, నైపుణ్యం పెంపొందించుకోవటం చాలా అవసరమన్నారు.

స్విమ్మింగ్‌లో కాంస్య పతకం

కంకిపాడు: సౌత్‌జోన్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్‌లో ఈడుపుగల్లు స్విమ్మర్ జి.సంపత్‌కుమార్ కాంస్యపతకం సాధించాడు. డిసెంబరు 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకూ కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో సౌత్‌జోన్ ఆక్వాటిక్ చాంపియన్‌షిప్ నిర్వహించారు. పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఈడుపుగల్లు స్విమ్మింగ్‌పూల్‌లో శిక్షణ పొందిన జి.సంపత్‌కుమార్ యాదవ్ 400 మీటర్ల వ్యక్తిగత మిడ్లేలో కాంస్య పతకాన్ని సాధించాడు. సత్తా చాటిన సంపత్‌కుమార్ యాదవ్‌ను కోచ్ సురేష్ ప్రత్యేకంగా అభినందించారు.

వృద్ధులకు అన్నదానం

కంకిపాడు: వృద్ధులకు అండగా నిలవాలని తహసీల్దార్ టీవీ సతీష్ సూచించారు. ఈడుపుగల్లు గ్రామానికి చెందిన అనుమోలు మహేశ్వరరావు, పుష్పలీలావతి దంపతుల జ్ఞాపకార్థం అనుమోలు ట్రస్టు ఆధ్వర్యంలో గోసాల ఆశ్రమంలో శనివారం అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని తహసీల్దార్ టీవీ సతీష్ ప్రారంభించారు. ట్రస్టు చైర్మన్ అనుమోలు వెంకటరత్నం, ప్రతినిధులు కోనేరు కోటేశ్వరరావు, అనుమోలు నవీన్‌కుమార్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

గన్నవరం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని గొల్లనపల్లి జెడ్పీహైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి రఘుబాబు, గుజ్జర్లపూడి వెంకటేశ్వరరావు దాతృత్వంతో పాఠశాలకు అందజేసిన క్రీడా పరికరాలను ప్రసాదరావు, పూర్వ విద్యార్థులు కలసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ యనమదల సుబ్బారావు, హెచ్‌ఎం కేవీఎస్ జగదీశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొడ్డు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. దాతలు అందజేసిన క్రీడా పరికరాలతో వాలీబాల్ ఆడించి ఆ మ్యాచ్‌ను అతిథులు తిలకించారు.



















